విశాఖ జూన్, 2013 వెల : రూ.10/-

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక



9లో

శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణము చూతము రారండి...







## తెలుగు జాతి రత్నాలు

3లో

RNI No. APTEL/2012/42810 POSTAL REGISTERED NO. VSP-189 / 2013 - 2015

# విశాఖ సంస్కృతి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 1 సంచిక : 11 పేజీలు : 60 వెల : రూ.10/-

డో.నెం.53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13
ఫోన్ నెం. 9603076777 Email : visakhasamskruthi2012@gmail.com

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | | 2 |
| **ప్రత్యేకం** | | |
| జాతిరత్నాలు | ఎంవీసీ ప్రభాస్ | 3 |
| స్మరణ | చిట్టిబ్రోలు సుబ్బారావు | 6 |
| పాకుడు రాళ్లు | మంగు శివరామప్రసాద్ | 7 |
| శ్రీ సత్యనారాయణస్వామి కళ్యాణం | | 9 |
| మన కుటుంబ వ్యవస్థ | పాల లక్ష్మి | 13 |
| **సీరియల్స్** | | |
| శ్రీరామాయణం | శ్రీరమణ | 15 |
| మూగవాని పిల్లన గ్రోవి | డా. కేశవరెడ్డి | 18 |
| మధురసమీరం | డా. ఐ.ఎస్.స్రవంతి | 21 |
| **ఫీచర్స్** | | |
| ఫేమిలీ ఆల్బం | మల్లాది వెంకటకృష్ణమూర్తి | 24 |
| మూమెంట్స్ | చంద్రశేఖర్ ఆజాద్ | 25 |
| తుంగభద్ర తరంగాలు | ఆర్.వి.రమణమూర్తి | 28 |
| విశాఖ సంతకం | నాగసూరి వేణుగోపాల్ | 31 |
| తెలుగు మనుగడ | మాకినీడి సూర్యభాస్కర్ | 33 |
| ఒంటిని పట్టించుకోండి | గణేష్ | 36 |
| **తెలుగు తెలివి** | | |
| రాజు కవి | పేరి రవికుమార్ | 38 |
| జీవనలిపి | డా.ఎస్.రఘు | 39 |
| **కథలు** | | |
| అదీ సంగతి | మంజరి | 40 |
| అమ్మమాట | యర్రా శ్రీనివాసరావు | 42 |
| **అవీ... ఇవీ...** | | |
| వండర్ కిడ్స్ | | 44 |
| కథా ప్రస్థానం | కలవాణి | 47 |
| హాస్యవల్లరి | మేడా మస్తాన్‌రెడ్డి | 48 |
| మిహిరకులుడు | | 50 |
| అనుగ్రహం | మల్లాజోస్యుల రవిశ్రీనివాస్ | 52 |
| చినుకుమాటగా | బి.గోవర్ధనరావు | 53 |
| మహామర్రిమాను | మాధవీ సనారా | 54 |
| పదకేళి | యర్రా చంద్రకళ | 55 |
| లేఖావళి | | 56 |

సంపాదకీయం



# ప్రకృతి పగబడుతోందా!

ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణవేత్తలు, వాతావరణ నిపుణులు అంటున్న మాట ఇది. మనకి వినడానికి చాలా ఇబ్బందికరంగా ఉండొచ్చు. కాని, ఇది కఠోర వాస్తవం. విపరీతమైన ఎండలు, భరించలేని చలి, వరద ముంపు ఇవన్నీ ప్రకృతి మూలంగా ఏర్పడుతున్నవే. వీటిని నిశితంగా పరిశీలించి చూస్తే ప్రకృతి మానవ సమాజంపై కన్నెర్ర చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. ఈ తరహా మార్పులు గత రెండు దశాబ్ధాల క్రితం నుంచి ఎక్కువగా గోచరిస్తున్నాయి. అంతకు ముందు ఉన్నా ఇంత దారుణంగా మాత్రం లేవు. దీనికి మనం, మన అనుసరిస్తున్న పోకడలే కారణం.

మనిషి హాయిగా బ్రతకడానికి కావాల్సినవి గాలి, నీరు, తిండి. ఈ వనరులను ప్రకృతి ముందస్తుగానే సమకూర్చింది. మన తాత, ముత్తాతలు ప్రకృతి ఇచ్చిన వనరులతోనే హాయిగా జీవించారు. స్వచ్ఛమైన గాలి కోసం చెట్లు. నీటి కోసం బావులు, చెరువులు, నదులు. ఆహారం కోసం భూమి. ఏ మేరకు ఎంతెంత ఉండాలన్నది ప్రకృతికి తెలుసు. కాని, మనిషి దురాశకు పోయి వీటన్నింటిని సర్వ నాశనం చేస్తున్నాడు. అడవులను, కొండలను కబ్జా చేసి అక్కడ ఉన్న వృక్ష సంపదను ఇష్టానుసారం నరికివేస్తున్నారు. చెరువులు, గెడ్డలను కబ్జా చేసి అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో భవంతులు నిర్మిస్తున్నాడు. దీంతో ప్రకృతిలో సమతుల్యం దెబ్బతింది. వాతావర సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అందుకే విపరీతమైన వడగాల్పులు. స్వచ్ఛమైన గాలి కోసం అల్లాడిపోతున్నాం. ఆక్సిజన్‌కి బదులు కార్బన్‌డయాక్సైడ్ పీలుస్తున్నాం. లేనిపోని రోగాలు కొని తెచ్చుకుంటున్నాం. కనీసం ఇప్పుడైనా మనం మేల్కొని పక్షంలో భవిష్యత్తు మరింత భయంకరంగా ఉంటుది. ఇది పర్యావరణవేత్తల హెచ్చరిక. విస్తృతంగా చెట్లను నాటడం, నదులు, చెరువులు ఆక్రమణలు పూర్తిగా నిరోధించడం ప్రధాన కర్తవ్యం. దీనికోసం ప్రజలు, ప్రభుత్వం, పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. అప్పుడే లక్ష్యం నెరవేరుతుంది.

**శిరేల సన్యాసిరావు, ఎడిటర్**



# జ్ఞానపీఠిపై తెలుగు భారతి

తెలుగు భారతికి హారతులెత్తిన ఆ ముగ్గురు సాహితీ విరాణ్మూర్తులూ ఆంధ్రభాషకు జాతీయ స్థాయి గౌరవాన్ని దక్కించి మన సాహితీ వైభవాన్ని విశ్వవిఖ్యాతం చేశారు. అత్యంత ప్రాచీన భాషగావెలుగులీనుతున్న తెలుగును జ్ఞానపీఠిపై సుప్రతిష్ఠితం చేసిన ఆ త్రిమూర్తులలో ఒకరు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అయితే, మరొకరు మహాకవి డాక్టర్ సి. నారాయణరెడ్డి, నిరంతర అక్షర తపస్సు చేసే సాహిత్య రుషి రావూరి భరద్వాజ. 43 ఏళ్ల సుదీర్ఘ కాలవ్యవధిలో ఇంత సుసంపన్నమైన తెలుగు భాషకు ఈ గౌరవం దక్కింది కేవలం మూడుసార్లే కావటం దురదృష్టకరం. దాదాపు 24 సంవత్సరాల తరువాతైనా ఇప్పుడు మన భాషకు ఆ గౌరవం దక్కటం, అందునా తెలుగు భాషా సంస్కృతీ వికాస సంవత్సరంలో ఈ అవార్డు సాధించుకోవటం గర్వకారణం.'రామాయణ కలవృక్షం' (విశ్వనాథ), విశ్వంభర (డాక్టర్ సినారె), పాకుడురాళ్లు (రావూరి భరద్వాజ) గ్రంథాలు మనకు జ్ఞానపీఠాన్ని దక్కించాయి. ఈ ముగ్గురు మహనీయులలో ఇద్దరు విశ్వనాథ, రావూరి కృష్ణాతీరంలో ఉదయించినవారయితే..సినారె వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన వారు.



ఎంవీసీ ప్రభాస్,

**కవిసమ్రాట్ విశ్వనాథ**

కృష్ణాజిల్లా నిమ్మకూరు ముద్దబిడ్డ విశ్వనాథ స్పృశించని సాహిత్య ప్రక్రియ లేదు. కావ్యం, కథ, నవల, నాటకం, విమర్శ, గేయం .. ఇలా తెలుగులో ఉన్న అన్ని సాహిత్యప్రక్రియలలోనూ శిఖరాయమానమైన సాహిత్య సృష్టి చేసిన సాహిత్యద్రష్ట విశ్వనాథ. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్లవారి శిష్యుడైన కవిసమ్రాట్ విశ్వనాథ సాహిత్యం వేయిపడగలుగా విస్తరిల్లింది. కిన్నెరసాని పాటలుగా పరుగులు తీసింది. భారతీయ సంస్కృతి,పురాణ వైభవాన్నికి అద్దం పట్టేలా ఆయన అందించిన రచనలు తెలుగు సరస్వతికి అపూర్వ అభరణాలు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా, పద్మభూషణునిగా,కళాప్రపూర్ణునిగా ఆయన అందుకోని గౌరవం లేదు. మొట్టమొదటి సారిగా తెలుగుకు జ్ఞానపీఠ పురస్కారాన్ని సాధించిన మహనీయు విశ్వనాథ.

**సాహితీ విశ్వంభరుడు సినారె**

**'కోరుకోవోయ్ మనిషీ!**
**కోకిల రాగశీలాన్ని**
**తానుతినేది వగరు చిగుళ్లే అయినా**
**తీయని గాన సుధలు పంచాలని..' - సినారె**

ఆయన పాట వింటే పగలే వెన్నెల, ఆయన మాట వింటే నయాగరా జలపాతమే, ఆయన కవిత ఇగిరిపోని గంధమే. ఆ మహాకవే ఆచార్య సి,నారాయణరెడ్డి. అధ్యాపకునిగా, ఆచార్యునిగా, తెలుగు భాషా సంఘ అధ్యక్షునిగా, వైస్‌చాన్సలర్‌గా, సినీ గీత రచయితగా, మహాకావ్య నిర్మాతగా, ఎనిమిది పదులు దాటినా తన కలం మధురిమలు తెలుగు పాఠకులకు అందజేస్తున్న అద్భుత రచయిత సినారె సువిఖ్యాతులు. విశ్వంభర కావ్యంతో 19 ఏళ్ల విరామం తర్వాత 1989లో తెలుగు భాషకు జ్ఞానపీఠాన్ని దక్కించిన మహాకవి సినారె.





'ఎవరికి ఈ సన్మానం, ఎందుకీ ఈ సన్మానం చెట్టంత ఎదిగిని చిగురుకి ఈ సన్మానం' అంటూ ఒక సందర్భంలో వినమ్రంగా చెప్పిన ఈ మాటలు ఈ సందర్భంలో స్మరించుకోవాలి. గజళ్లు రాసినా ప్రపంచపదులు పలికించిన ఒక విలక్షణ, ఒక అపూర్వ భావుకత ఆయన రచనల్లో తొణికిస లాడుతుంది.

**సాహిత్య రుషి భరద్వాజ**

'చలం పుస్తకాలు సారస్వతం కావనేదే కాకుండా, ఏ భాష కన్నా తలవంపులు అంటారు ప్రాజ్ఞులు. అలాంటి దుష్ట సంప్రదాయిం చలంతోనే ఆఖరుకాక, అది భరద్వాజ వంటి కొత్త రచంతల ద్వారా పెర్‌పెట్యుయేట్ కాబోతుందంటే చాలా నిరాశపుడుతుంది ఈ తెలుగుదేశపు భావి నిర్ణయి సారస్వత ప్రభువులకు.' 1950లో రావూరి భరద్వాజ 'రాగిణి'కి చలం పరిచయి వాక్యాలు రాస్తూ ఈ మాటలాన్నారు. తొలి రోజుల్లో భరద్వాజ కలంలో 'కామాజిక స్పృహ' తొంగిచూస్తే ఆ తరువాత ఆయిన రచనలో 'సామాజిక స్పృహ' ఆవిష్కతమైంది. చలం ప్రభావంతో సెక్సు కథలు రాస్తూ కూర్చునే భరద్వాజ ఒక్కసారి సిద్ధార్థుడిలా అథోజగత్ సహోదరులవైపు తన దృష్టి సారించి అపారమైన కారుణ్యంతో తన సాహిత్యాన్ని పీడితులకు, తాడితులకు అంకితం చేశాడు. చలం ఆశించినట్టు చలం ప్రభావంతో రచన సాగించకుండా తనదైన స్వీయిమార్గంలో అన్వేషణ సాగించారు భరద్వాజ. ఒక నిరక్షరాస్యుడిలో, దారిద్ర్య దుఃఖవహ్నిలో చిక్కుకున్న ఒక దురదృష్టవంతుడిలో, అడుగడుగునా శాపాల శూలాల గుచ్చుకున్న ఒక శాపగ్రస్తుడిలో - సాహితీ విరాణ్మూర్తిని దర్శించదలచుకుంటే, పట్టుదలకు మారుపేరై- ఒక గడ్డివెక్క మహావృక్షంగా మారినరీతి - తెలుగు సాహిత్యంలో చలం, గోపీచంద్ సరసన సగర్వంగా తన రచనను నిలబెట్టే రావూరి భరద్వాజను కలుసుకోండి.

**కష్ణమ్మ ముదుబిడ్డ**

ఎక్కడో కృష్ణా జిల్లాలోని చిన్న పల్లెటూరు మొగులూరులో కోటయ్య, మల్లికాంబ దంపతులకు జూలై 5, 1927లో జన్మించిన భరద్వాజ గుంటూరు జిల్లా తాడికొండ వచ్చే వరకు చిన్నతనాన ఐశ్వర్యపు సుఖాల్ని అనుభవించినవాడే, అంతే ఆ తరువాత వారి ఆస్తి హారతి కర్పూరంలా హరించుకుపోవడంతో 8వ తరగతితో చదువుకు స్వస్తి చెప్పి పొట్టి చేత పట్టుకోవాల్సి వచ్చింది. ఉన్న ఊళ్లోనే రంపపుకోత కూలీగా, కమ్మరి దగ్గర తిత్తులు ఊదటానికి, స్టోర్సులో సరుకులు అందించే బాయ్‌గా, వ్యవసాయి కూలీగా, పొగాకు కంపెనీలో పనివాడిగా కుదిరి దిక్కూమొక్కు లేకుండా దేవాలయాల్లోను, పొలం గట్ల మీద, చెరువు కట్టలమీద, ప్రెస్సుల్లోను, పనికిరాని కాగితాల మధ్య నిదురిస్తూ తనకూ ఏనాటికైనా మంచిరోజులు వస్తాయన్న ఆశతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆకలి దహిస్తున్నా ఎన్నో ఆలోచనలతో కాలం వెళ్లదీస్తున్నాడు ాల భరద్వాజ. "దరిద్రం చాలా మందికి పిరికిపాలు పోస్తుంది. నాకూ పోసింది. కానీ ఆ పిరికిపాలు తాగి నేను రాటుదేలాను. నా చిన్నతనంలో, అన్ని బాధలూ, కష్టాలూ, అవమానాలు, ఈసడింపులూ అనుభవించకపోతే నేనసలు రచయితనై ఉండేవాడినికాదు" అంటారు భరద్వాజ. భరద్వాజ సినీరంగంలో మూడేళ్లు గడిపారు. ఆ రంగం మధ్య ఆయిన ఎదుర్కొన్న కష్టసుఖాల్ని 'పాకుడు రాళ్లు' నవలలో వ్యక్తీకరించాడు. ఈ నవల సినీపరిశ్రమకు అద్దం పడుతుంది. ఇప్పుడు ఆయినకు జ్ఞానపీఠం తెచ్చిపెట్టింది ఈ పుస్తకమే. చిన్నతనంలో దారిద్ర్యం కారణంగా తానేమీ చదువుకోలేకపోయానని ఆయిన ఇప్పటికీ బాధపడుతుంటారు భరద్వాజ. ఏ చదువూలేకపోయినా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టాను, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సొంతం చేసుకుని స్వయంకృషికి మారు పేరై జ్ఞాన పీఠుడయ్యారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1848**

* * *